చిన్నకథ

రామానుజం ఆ రోజు జేస్తూనే చాలా కులాసాగా ఉన్నాడు. పట్టరానంత సంతోషంగా ఉంది. తను ఖాళ్లాళ్లు పడ్డ కష్టాలు గట్టెక్కే రోజు వచ్చినట్టే! తన భవిష్యత్తు ఎంతో బాగుండే అవకాశం కలుగుతోంది. తను జీవితంలో వాంఛించేది, వాంఛింపదగినదీ కూడా అదే! ఇంక తనకి అట్టే ఇబ్బంది లుండవు. తను కూడా జీవితాన్ని ఇకమీదట ధైర్యంగా ఎదుర్కోగలగవచ్చును. ఖాళ్లాళ్లుగా ఆ శక్తిని తన కిమ్మనమని, అటువంటి అవకాశాలు తనకి కలిగించమని భగవంతుడిని పరి పరి విధాల ప్రార్థించాడు. ఈనాటికి ఆపరాత్పరుడికి దయ గలిగింది. ఇదంతా తన అదృష్టమే! కాకపోతే తనభార్య జాతకప్రభావమే! లేకపోతేనంటే ఏళ్లు పుట్టినటువంటి వేళా విశేషమే! కారణం ఏదయితేనేం ? తనకి మాత్రం శుభ ఘడియలు సమీపిస్తున్నాయి.

ఈవిధంగా తనలో తను అనుకుంటూండగా తనకి తెలియకుండానే తన పెదవులమీద నిల్చిన చిరునవ్వును చూసింది అతని భార్య శకుంతల. తన భర్త ముఖంలో ఎన్నడూ అంతటి తృప్తి, ఆనందరేఖలు కనిపించని కారణంగా ఆమెకు కొంచెం కొత్తగా కనిపించిం దతని ముఖం.

"ఏవో తియ్యటి కలలు కంటూ కళ్లు తెరచినట్టున్నారు—ఏమిటి కథ ?....." అంటూ ప్రశ్నించిం దామె.

"ఆ !.....ఆ !.....ఏమీలేదు.....ఇప్పుడే లేవాను....." అన్నాడు రామానుజం—పాలత్తుగా వినిపించిన అర్ధాంగి మాటలకు ఉలిక్కిపడి.

"అది తెలుస్తూనే ఉంది. అయ్యగారికి అంత సంతోషం కలిగించే ఆలోచన ఏంవచ్చిందా—అని" అంది.

"మరేంలేదు గాని, నిజంగా ఒక శుభవార్తేను కుమా !"

"ఏమిటో అది ?"

"ఏముంది ? నిన్నను మా ఆఫీసరు నన్ను గురించి ఏమన్నాడో తెలుసా ? నా అంత కుదురుగా పనిచేస్తున్న వని చేసేవా డెవడూ లేడన్నాడు."

"బాగానే ఉంది! ఇదా ? ఇంకా ఏమిటో నమకున్నాను. మిమ్మల్ని గురించి ఆయన అలా ఎందుకంటాడు ? మీరు అసలే ఉబ్బులరంగ దాయె! ఇంకాస్త ఉబ్బేస్తే మీరు రాత్రి, పగలు అదేరకంగా పనిచేస్తూంటారు గదా అని అల్లాగ అని ఉంటాడు. అంతేగాని, మీమీద ఉన్నవళంగా ఆయనగారికి ఎక్కడలేని అభిమానమూ పుట్టుగొచ్చి మాత్రం కాదు. ఆ ఆఫీసర్ల తీరుచే అంత!" అంది నిర్లక్ష్యంగా.

"చాలా గొప్పగా సిద్ధాంతీకరించావు కాదూ ? నీమాత్రం తెలివి ఇంక ఎవరికీ లేదు. ఆయన ఆ ఒక్కమాటే కాదు అన్నది—'రామానుజం చాలా మంచివాడు. వృద్ధిలోకి వస్తాడు' అని కూడా అన్నాడు" అని చెప్పాడు.

"సా.....కా.....!నేను అనుకున్నది అసలే నిజమవ్వనూటా ! దానివల్ల మనకి ఒరిగే దేమంటండీ ?—మీ చాదస్తంగానే!" అందామె.

"అవున్లే! నువ్వు ఆడదానివనిపించుకున్నావ్—నీకరకే ! నీకు అంతే అర్థమ్మౌంది. నేనేం చెయ్యమన్నావ్? జాగ్రత్తగా విను! నాగరాజు ఇంక మూడు వేళల్లో తిరిగొస్తాడు. అప్పుడు ఆ ఉద్యోగం మా ఆఫీసరు ఎవరి కిమ్మంటే వారి కిస్తారు. అందుచేత మనం జాగ్రత్తగా ఉండి, ఆయన అభిమానం సంపాదించుకోవాలి! తెలుసా ? ప్రమోషనమ అంటే ఏమిటనుకున్నావ్ ? ఆఫీసరుగారు తమధ్యన అంటూన్న మాటలు వింటే దానికి తప్పుకుండా నన్నే రికమెండు చేస్తారనిపిస్తోంది" అన్నాడు ఉత్సాహంగా.

"అన్ని ఆఫీసుల్లోనూ మీలాంటి వాళ్లు ఉంటే వాళ్లు సగానికి సగంమంది గుమాస్తాలని తగ్గించేసుకోవచ్చును. మీరు ఇంత అవాయకు లేమిటండీ ? వాళ్లు మిమ్మల్ని అలా పొగడటం ఒక వెర. ఆ ఎర చూసింది మీచేత పనంతా చేయించుకుంటూ రంతే!" అంది.

"నీ తెలివి తెల్లారినట్టే ఉంది ? అయినా నా తెలివి తక్కువ గాని నీకు ఇవన్నీ చెప్పట మెందుకు? నీకేం అర్థమవుతాయి ? అసలు ఆయన చూచాయగా తేల్చాడు కూడాను. ఒకళ్లిద్దరి దగ్గర—నాగరాజు తరవాత ఆ ఉద్యోగంలో నేనే వస్తానని, నాకంటే అర్హుడు, కష్టపడి పనిచేసే వాడు మరొకడు లేడని ఆయన అంటేనే ?"

"సరే మీ యిష్టం! అవన్నీ నాకు ఎందుకు గాని, అసలు ఇవాళ లేవటం ముఖం కడుక్కోవటం గాగ్రా కార్యక్రమా లేవైనా ఉన్నాయా ?—లేవా ? ఎప్పుడో రాబోయే ప్రమోషను మాట కేం గాని, ఇప్పుడు దాన్ని గురించి కలలు గంటూ మురిసిపోతూ ఈ సందడిని ఆఫీసుకు ఆలస్యంగా వెడితే మాత్రం బాగా సత్కరిస్తాడు మీ ఆఫీసరుగారు. ఇంక లేవండి!—అవతల నాకు బోలెడు పనుంది" అంటూ విసురుగా వంటింట్లోకి వెళ్లిపోయింది శకుంతల.

ఆమె వెళ్లగానే అతను కూడా లేచి కాలకృత్యాలు తీర్చుకున్నాడు. పనులన్నీ చేసున్నాడన్న మాటేగాని, అతని దృష్టి అసలు అక్కడ లేదు. ఆఉదయం అంతా పరధ్యానంగానే ఉన్నాడు. ఒకటి చెయ్యబోయి ఒకటి చేస్తాడు.

ఆదరా బాదరగా పనులన్నీ పూర్తి చేసుకుని ఆఫీసుకు చేరుకున్నాక ఆనేక ఒకటవ తారీఖు అన్నమాట గుర్తుకు వచ్చింది. ఇదివరకుంటే ఆ ఒకటవ తారీఖుకోసం ఎంతగానో ఎదురు చూసేవాడు. ఒకటవ తారీఖులన్నీ తన జీవితంలో పర్వదినాలుగా భావించేవాడు. వెల పొడుగునా చేతిలో చిల్లిగవ్వ కూడా లేని తన చేతిలోకి జీతపు రాళ్లు వస్తాయి. వెల పొడుగునా తనని విసుక్కుంటూ, కసురుతూ మాట్లాడే కిరాణా కొట్టు సుబ్బయ్య, పాలమ్మి, ఇంకా ఇతరులు కూడా ఆనాడు తనని ఎంతో ఆదరాభిమానాలతో చూస్తారు. ఇంటిల్లిపాదీ వారివారి కోరిక లన్నింటినీ సవివరంగా వెల్లబుచ్చుతారు. ఆ క్షణంలో ఈ సర్వ జగత్తూ తన

శ్రీ

మధిర భానుమూర్తి

మీదనే ఆధారపడి బ్రతుకుతున్నదనే భావం కలుగుతుంది. అప్పు డెంత తృప్తి! ఎంత ఆనందం! అందులో తనకి మిగిలేది ఏమీ లేకపోవచ్చును గాక ! తనకున్న అప్పులన్నీ పూర్తిగా తీర్చడానికి ఆ సొమ్ము చాలకపోవచ్చును గాక! అంతమాత్రం చేత ఆ అనుభూతిని కాదనగలమా ?

మరుక్షణంలోనే అదంతా మాయమయింది. ఎక్కడి కక్కడే పగం పగం చెల్లుపెట్టడం, ఎవరికీ సంతృప్తీ కలుగకపోవడం వీటి వల్ల మనస్సు క్షోభపడేది! ఏ ఒక్కరినీ తమ తృప్తిపరచలేకపోయాడు. అది తన జీవితంలో సాధ్యమవుతుందా?—అనే ఆలోచన వచ్చేది. అదే అతడిని క్రుంగదీసేది.

ఇక మీదట ఈ అనుభవాలు, అనుభూతులు తనకి కలుగవలసిన అవసరం లేదు. మహా ఓపికుడితే రెండు నెలలు, ఇక పోతే, మూడు నెలలు, అంతే! ఆ ప్రమోషను కాస్తా వచ్చిందంటే జీతమూ రెట్టింపు అవుతుంది. జీవితమూ సుఖంగానే సాగిపోతుంది. కొత్తల్లుగా నిలవ చేసేందుకైతే సరిపడక పోవచ్చును గాని, యథాశక్తిని జీవితం సుఖమయం చేసుకోవానికి ఆ జీతం సరిపడి తీరుతుంది...ఆ మధ్యన ఒక జ్యోతిష్కుడు కూడా చెప్పాడు ఇంక కొద్ది కాలంలో తనకి మంచిరోజులు రానైఉన్నాయని?...అప్పుడే ఆ మాటలు కనిపిస్తున్నాయి కూడా?....

ఈ ఆలోచనల్నీ ఒక దాని వెనుక ఒకటిగా వచ్చేసరికి రామానుజానికి ఒక చిరునవ్వు వచ్చింది. ఈ రోజు కూడా చాలా మంది తమ జీతం పుచ్చుకుని విధులకి వచ్చేసరికి ఒకరొకరు ముందు మరొకరు తీసుకోవాలని పోటీలు పడుతూ సిద్ధంగా ఉంటారు. ఇంక ఇలాంటి రోజులు తనజీవితంలో మహా ఉంటే మూడు ఉండేవు, నాగులు ఉండేవు, అంతే. అంతకంటె ఉండవు. తరువాత తనకి పై ఉద్యోగం రావటం, పుచ్చుకోవటం జీతం హస్తాంతరం అవుతూ ఉండటం జరుగుతాయి. అందుచేత తమ ఇంక ఎవరికీ బాకీ పడడు. అరువులు తెచ్చుకుని తీర్చలేక బాధపడవలసిన ఖర్మ తనకేమీ ఉండదు.. ఎడతెరిపి లేకుండా పని, అనుక్షణం తనని ఉక్కిరి బిక్కిరి చేసేస్తున్న ఆలోచనా పరంపరలోనూ మునిగిపోయి ఉన్న రామానుజానికి సాయంత్రం అయిందన్నట్లే తెలియదు. ఆఫీసులో వారంతా జీతాలు పుచ్చుకుని వెళ్ళి పోతున్నారు. బంట్రోతు వచ్చి తనవి జీతం పుచ్చుకునేందుకు రమ్మంటున్నారని చెప్పాడు. ఆ మాటకి పని ఆపి, జీతం పుచ్చుకుని ఇంటికి వెడదామని లేచాడు.

రామానుజం జీతం తీసుకుని, సరిచూసుకుని బయటకు వెళ్ళబోతూ ఉండగా "రామానుజం గారూ,..."అంటూ ఆఫీసరు పిల్చాడు.

"అయ్యా—పిలిచారా?..."అని అడిగాడు రామానుజం.

"మరేంలేదండి, మాట ఒక సారి ఇలారండి,...." అని అధికారి పిలుస్తూంటే రామానుజానికి అంతుబట్టని ఆలోచనలు వచ్చాయి. తను ఇన్నాళ్ళ నుంచి ఎదురు చూస్తున్న క్షణం రానే వచ్చిందని ఎగిరి గంతేశాడు—మనస్సులోనే.

"కూచోండి,...అలా కూచోండి,..."

అన్నాడు ఆప్యాయంగా కుర్చీ చూపిస్తూ ఆఫీసరు.

"ఎంత అదృష్టం, ఎంత సౌభాగ్యం, ఎటువంటి మధురక్షణం, కలలోనైనా తను ఊహించని సంఘటన. తను ఆఫీసరు కెదురుగా కుర్చీలో కూచోటమా? ఒహో, అదృష్టమంటే అలా ఉండాలి,...పెద్దవాళ్ళనలేదూ—కష్టపడి, ఒళ్ళు వంచి పని చేసుకుంటే ఎప్పుడూ దానికి ప్రతిఫలం ఉండితీరుతుందని?...తను అల్లాగ ప్రవర్తించాడు. తనకి ఆ ఫలితం సంప్రాప్తించింది..."అనుకున్నాడు మనస్సులోనే రామానుజం. కూచుందామా, వద్దా అని ఆలోచిస్తుండగా ఆఫీసరు

గత మార్చి 22 వ తేదీన విజయవాడలో జరిగిన పశుప్రదర్శనోత్సవ సభకు అధ్యక్షత వహించిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డిగారు ఉపన్యసించడం

కరిగినకల ★

మరొకసారి బలవంతం చెయ్యటం వల్ల కూచోక తప్పింది కాదు.

"మీరు మరోలా అనుకోనంటే...ఒక్క మాట..."అంటూ నసిగాడు ఆఫీసరు.

"ఎంతమాటన్నారు.?తమరు సెలవియ్యటం నేను మరొకలాగున అనుకోవటమూనా? అలాంటి దెప్పుడూ లేదు. సెలవియ్యండి,..."అన్నాడు రామానుజం—తనకు చేతనైనంత వినయం తెచ్చిపెట్టుకుని.

"బొత్తిగా గడ్డురోజులయి పోయాయండి, ఈ రోజుల్లో చదువులంటే ఓ పట్టాన తెముల్తాయా చెప్పండి, మా పెద్దాడువ్వాడా? వాడికి నెలకి రెండు వందలు పంపిస్తేనే గాని కుదరదు. మళ్ళా కాలేజీకి కట్టే డబ్బూ, అదీ వేరేను సుమండీ?...చదువులయాక పిళ్ళంతా ఏం పంపిస్తారో, ఏమిటో మనకేమీ తెలియదుగాని, ఇప్పుడు మాత్రం వల్ల మాలిన ఖర్చులు పెడుతున్నారు..."అన్నాడు ఆఫీసరు రామానుజం ముఖంలోకి పరీక్షగా చూస్తూ.

ఆయనకు కష్టసుఖాలన్నీ తెలియటం వల్లనే తన మీద సానుభూతి కలిగి ఉంటుంది. తనకి వచ్చే కొద్దిపాటి జీతంతో గంపెడు సంసారాన్ని తాను ఈదలేక పోతున్న నైపుణ్యం ఆయన గ్రహించగలిగాడు.తనకి నడుపాయంగా ఉండేందుకే పై ఉద్యోగం తనకిప్పించాలని చూస్తున్నారు. అధికారులంటే అలాగ ఉండాలి: క్రింది వాళ్ళ కష్టసుఖాలు గమనించి సానుభూతితో ప్రవర్తిస్తే వారి ఆదరాభిమానాలు సంపాదించగలుగుతారు. ఆఫీసర్లనందరినీ కలిసి చెడ్డవారుగా చిత్రించే వారందరికీ తాఁయన ఒక్కసారి చూపిస్తే బాగా తెలిసి వస్తుంది—అనుకున్నాడు రామానుజం.

"మరేంలేదండి! అలాగే ఉన్నాయి రోజులు—" అని పైకి అన్నాడు.

"అవునండి! మొన్నుంటే మొన్నను రెండు వందలూ పంపాను. మళ్ళా ఇవాళ వచ్చింది. నేను మాత్రం ఎక్కడనుంచి తేగలను చెప్పండి! నా దగ్గ రేమైనా గడు లున్నాయా—త్రవ్వటానికి? కాక, చెట్లేమన్నా ఉన్నాయా—దులపటానికి?..." అన్నాడు ఆఫీసరు భారంగా.

"అవును మరి!" అన్నాడు రామానుజం అవధి మితమైన సానుభూతిని వ్యక్తపరుస్తూ. అంతకుముం దెప్పుడూ ఆఫీసర్లకి కూడా ఇటువంటి ఇబ్బందులు, సమస్యలు ఉంటాయని ఎరుగని రామానుజానికి చాలా ఆశ్చర్యమే వేసింది. "అయితే ఇంతంతవారికి కూడా ఇలాంటి సమస్యలుంటూనే ఉంటా యన్నమాట...." అనుకున్నాడు.

"మీకూ అవసరమేనని, కష్టమేనని నాకూ తెలుసు ననుకోండి! కాని, నా అవసరం అలాంటిదయింది—అందుచేత మిమ్మల్ని ఇబ్బంది పెట్టవలసివస్తోంది. ఇప్పుడు నేను ఈ సొమ్ము గనక పంపకపోయినట్లయితే వాణ్ణి కాలేజీలో చదవనివ్వరు—అందుకని...." అంటూ పనిగాడు ఆఫీసరు.

ఆయన అంటూన్న ప్రతి మాటకీ తనకు అనుకూలమైన అర్థం తీసుకుంటూ ఆలోచిస్తున్న రామానుజానికి ఆయన అనే మాటలు పూర్తిగాను, సరిగ్గాను బోధ పడ్డట్టు లేదు. "ఆ! ఈ మాత్రానికి మాకు ఇబ్బం దేముంది లెండి?..." అన్నాడు.

"అలాగ అనకండి! ఎవరి కుండే ఇబ్బందులు, ఖర్చులు—వాళ్ళకుంటాయి....." అన్నాడు ఆఫీసరు.

"అలాగే ననుకోండి...." అని రామానుజం ఆఫీసరు అభిప్రాయాన్ని బలపరిచాడు.

"జీతం తీసుకున్నారా?...." అని ఆఫీసరు అడిగాడు.

"ఆ!....ఇప్పుడే తీసుకున్నానండి" అని జవాబిచ్చాడు రామానుజం.

"నాకు రెండు వందల సమారువరకూ సిద్ధంగానే ఉందనుకోండి? ఒక్క ఎనభై రూపాయలు తక్కువయింది. ఏ బాపతూ లేకపోయింది. మీరు మరీ ఇబ్బంది అనుకోక, శ్రమ అనుకోకుండా వుంటే నాకు ఎనభై రూపాయ లిద్దురూ! వచ్చే వెళ్లో ఇస్తాను. ఈలోగా ఎక్కడేనా సర్దుబాటయితే అప్పుడే ఇచ్చేస్తాను....." అన్నాడు ఆఫీసరు.

తన చెవులని తను నమ్మలేకపోయాడు రామానుజం. ఇది నిజమా? కలా? ఏమీ అర్థం కావటం లేదు. ఆఫీసరు తనని చేబదులు అడగడమేమిటి?.....ఇదేం విపరీతం? తను ఇప్పుడు ఏమని జవాబు చెప్పాలి?.....ఏమీ పాలుపోవటం లేదు. అంతా బంగారుగా ఉంది.

"పోన్లెండి! మరొకరిని అడుగుతాను. మీరు ఇబ్బంది పడొద్దు....." అన్నాడు ఆఫీసరు.

"అబ్బెబ్బె! ఇబ్బం దేముందండి?—ఈ మాత్రానికేనా?...." అనేసింది రామానుజం నోరు—అతని అంగీకారం తీసుకోకుండానే...అతనింకా ఆజ్ఞాపించకుండానే అతని చొక్కా జేబులోంచి ఎనిమిది పది రూపాయల నోట్లు లెక్కపెట్టి బల్లమీద పెట్టి, ఆఫీసరుకి నమస్కారం చేసింది.

వాలుగుసార్లు మనిషిని పంపిం-డబ్బు కోసమని" అంటూ.

"ఊహూ!....." అన్నాడు ముఖభావంగా రామానుజం.

"పరి నెలా ఒకటో తారీకున రాత్రి ఇంటికి రావటంతోటే ఎవ రెవరికి ఎంత ఇవ్వాలో, ఎంత ఇవ్వదలుచుకున్నాడో, ఆ నెలలో చెయ్యవలసిన కొత్త ఖర్చు లేమిటో, తగ్గించవలసిన ఖర్చులేమిటో అవన్నీ లెక్క చూసుకుని తేల్చుకునేవాడు. ఇవాళ మాత్రం ఇంటికి వచ్చిన వాళ్లనేవటివరకూ ఆ ప్రస్తావనే లేకపోయేసరికి తప్పనిసరయి శకుంతలే తెచ్చింది. దానికి కూడా ఆతను ముఖావంగానే జవాబివ్వటం కొంచెం ఆశ్చర్యం కలిగించింది శకుంతలకి.

"ఏం? ఖాళీ జీతాలు ర లేదా?" అని ప్రశ్నించింది ఆతనికి దగ్గరగా కూచుని.

"రా కేం? వచ్చాయి" అన్న డతను.

"మరి అలా ఉన్నారేం? ఎవరికీ ఏమివ్వాలో లెక్క చూశారా. . . "

"ఇంకా లేదు!...."

"అయితే భోజనం చేశాక లెక్క చూసి ఇచ్చేస్తే సరి!....."

"అల్లాగే చెయ్యమ్మా. వచ్చే వెళ్లో....."

"ఏం?...."

"....."

"ఏమండీ?..... అల్లాగ అన్నారేం?...అంది. ఎలాగయినా చెప్పేగాని వదిలేటట్టు లేదామె. ఎలాగ చెప్పాలో తెలియలేదు రామానుజానికి. కాని చెప్పటం తప్పదు.

"అది కాదు ఈ వెళ్లో పాపం చాలా అవసరం వచ్చి అడిగేసేసు, మా ఆఫీసర్‌గారికి ఇచ్చాను ఎనభై రూపాయలు. మిగిలిన డబ్బు మనం వాడుకుంటూంటే సరిపోతుంది కదమ్మా" అంటూ ఒక్కొక్కమాటే జాగ్రత్తగా వదిలాడు రామానుజం. ఆ మాటలు అంటున్నంతసేపూ ఏదో మహాపరాధం చేసినవాడిలా బాధ పడుతూ, ఆమె ముఖకవళికలలోని మార్పులని జాగ్రత్తగా గమనించాడు.

"ఆ!... అనుకున్నంత పని చేశాడు దొంగముండాకొడుకు?... నేను చెప్పలేదుటండీ. వాడు మిమ్మల్ని వూరికే పొగడటం లేదని!... వాడు అడిగితే మీరెలా ఇచ్చారండీ! ఏ నెలకి ఆ నెల ఎంతోకొంత ముట్టజెప్తూ ఉంటూనే వూరికే రంకెలు వేస్తున్నారు. కిరాణా కొట్టువాడూ, బట్టల కొట్టువాడూను. ఈనెల్లో అసలు ఏమీ ఇవ్వకపోతే ఇంకెల్లాగ? మన కేమంత ఎక్కువగా వచ్చి పడిపోతోందనుకుని వాడికి అప్పు పెట్టారండీ! అయ్యో! రామ! ఇదేం మనుష్యులమ్మా!... తుకి తోచదు!. కొస్తే వినరు!" అంటూ బుగ్గలు గొక్కుంది.

"ఏమిటా ఘోరత? ఎందు కంతంత పాలికేక లేస్తావ్? ఇప్పుడేమంత కొంప ములిగిపోయింది? అక్కడికి నువ్వేదో మహా తెలివైనదానిలాగ, నేను తెలివి తక్కువవాడిలాగ మాట్లాడతావేం? మగాళ్లం అనేకం చేసుకుంటాం-అవసరాన్ని బట్టి...అన్నీ నీకు విన్నవించుకుని, నీ అనుమతి సాంధాలేమిటి? నేనుమాత్రం ఇవన్నీ ఆలోచించలేదూ? నాకు తెలియదూ ఏమిటి? ఇలాంటి లేహాలేహాలకి మొహం చూసుకుంటే ఆ ప్రమోషను కాస్తా వెనక్కి వెడుతుంది. తెలుసా?.... ఏకేం?: చెప్తావ్? కావాలంటే ఆ షాపాకార్లని మరోవెల వోపిక పట్టమందాం. అంతే! పాపం! ఎంతో అవసరం లేకపోతే ఆయనంతటి వాడు నన్ను అప్పు అడుగుతాడా?" అన్నాడు ఆఫీసరుకు, తనకు జరిగిన సంభాషణని నెమరు వేసుకుంటూ.

"అదుగో! నేను చెప్పలేదూ? అదే మీకున్నది! ఆయనంతవాడు అప్పు అడిగి డబ్బంతోటే ఉబ్బితబ్బిబ్బైపోయా రంతే! అంతేగాని, మన అవసరాలు ఎలాంటివో ఆలోచించారు కాదు... అవసరాలేంటి? అందరికీ ఉంటాయి మనకిలేవూ? మనకి డబ్బు చేదా? కాదుగా! ఇన్నాళ్ల నుంచి మనకి డబ్బు అవసరమైతే ఎవరినేనా అడిగామా ఏదో అలాగే కాలక్షేపం చేస్తూ గొస్తున్నాం గాని? ఏమిటో మీ 'ఇది' మీది! నా మాట బొత్తిగా పడదు! ఆయనేదో ప్రమోషు నిప్పిస్తాడని వూరికే కలలు గంటున్నారు...."అంది.

"ఇప్పుడెల్లాగే అంటూఉండు. రేపు ఆ ప్రమోషను వచ్చిన తరువాత నువ్వే బాధ పడుదువు గాని ఆయన్ని అవరాని మాటలు అన్నందుకు.... నీకు మంచి చెప్పినా తెలియదు.. చెడ్డచెప్పినా తెలియదు. అన్నింటికీ అర్థంలేని అనుమానాలేనా?... ప్రతిదానికి వెర్రి అర్థాలు తీస్తే ఎలాగ?...." అన్నాడు కొంచెం కోపంగాను, విసుగ్గాను.?...."

"అవున్లెండి! నావన్నీ విపరీతమైన అర్థాలే! అయినా మిమ్మల్నిచి లాభం ఏమిటి? ఆ మాయదారి వాడేదో మత్తుమందు బిల్లే ఆడిస్తున్నాడు. వాడు ఆడించినట్టల్లా మీరు ఆడుతున్నారు. ఈ మైకంలో ఉన్నంతకాలం ఆయన మాటలకీ, చేతలకీ మీకు మాంచి అర్థాలే కనిపిస్తాయి లెండి?....." అంది.

"ఎందుకు వీతోటే?... నీ కిష్టమైన ఏం అర్థమవుతాయి గనుకను? దానికేం గాని, ఈ నెలకి కొంచెం వోపిక పట్టమను వాళ్లని. వచ్చే నెల్లో డబ్బు వచ్చేస్తుంది. గుక్క అంతా ఇచ్చేద్దాం!..." అన్నాడు.

"ఈ అక్రమంతలు నాకా ఏమిటి? మీరే చెప్పుకోండి! తెల్లవారేసరికి వాళ్లంతా ఎలాగూ వస్తారు! ఈ బెడద నాకెందుకు?..."

"వూ! పరేశీ! పోనీ, నేనే చెప్తాను... పెద్ద బాదేముంది?" అన్నాడు రామానుజం పొందాగా.

మర్నాడు అందరికీ అనేక విధాల నర్థి చెప్పదానికి ప్రయత్నించాడు. ఎలాగో కాస్త దయతలచి ఆ నెలకి వూరుకోమని, వచ్చే నెలలో బాకీలన్నీ పూర్తిగా చెల్లు పెడతానని, తప్పని పరి ఖర్చు ఒకటే అనుకోకుండా వచ్చిపడటం వల్లనే అలా చెయ్యవలసి వచ్చిందని పరిపరివిధాల చెప్పాడు. వాళ్లని ఒప్పించేసరికి రామానుజానికి తల ప్రాణం తోకకి వచ్చింది.

తరువాతి నెల మొదటి తారీఖున జీతాలు పుచ్చుకున్న తరువాత ఆఫీసరు గది ముందు ఆయన దృష్టిలో పడేందుకు తగిన జాగ్రత్త తీసుకుని కాలక్షేపం చేశాడు. కాని ఆయన తన్ను గమనించినట్టు లేదు. ఏదో చాలా పని మీద ఉన్నట్టున్నారు. పోనీ, జ్ఞాపకం చేస్తేనో! రా! ఏం జరుగుతుంది అంత పెద్దవాడికి వేలా పాలా లేకుండా ఇలాంటివి జ్ఞాపకం చెయ్యడం ఏం మర్యాద? ఇవాళ కాకపోతే రేపు ఇస్తారు. బాధే ముంది? ఆయన దగ్గర సొమ్ముందంటే ఇవన పెట్టెలో ఉన్నట్టే గదా? అని మనస్సుని సమాధాన పరుచుని ఇంటికి జేరాడు.

గుమ్మంలో అడుగు పెడుతూ ఉండగానే "ఏమండీ! ఆయనగారు ఆ ఎనభై ఇచ్చాడా!?" అని అడిగింది శకుంతల.

"ఆ ఇస్తారు! ఇవ్వకేం చేస్తారు? ఇవాళకి ఇన్నాళ్ల!"

"అవునుకోండి! కాని, ఒకటి చెప్తా, కోపం కాదు, ఏమీ యీపాయంలే ఎలా ఇస్తాయంటా,... అడుగుతాను—తప్పేమంటండి?..."

"సరే మీ ఇష్టం!..."

"మరి సెలవా?..."

"అలాగే!..."

నాగరాజు ఇంటి దగ్గరనుంచి వచ్చాక తాలనేవు ఆలోచించి, మర్నాడు ఆఫీసరుని అడిగెయ్యటానికి నిశ్చయించుకున్నాడు రామానుజం.

మర్నాడు ప్రొద్దుటనుంచి సాయంత్రం వరకూ పంచిన తల ఎత్తకుండా పనిచేసి, అందరూ వెళ్ళిపోయ క మెల్లగా ఆఫీసరు గది దగ్గరకు వెళ్ళి, లోపల బల్లకి దగ్గరగా నుంచున్నాడు.

సుమారొక గంటయాక ఆయన రామానుజంకేసి ఒకసారి చూసి, తలపంచుకుని "ఏమండీ, ఏం కథ?..." అని అడిగాడు ఆఫీసరు—పనిలో మునిగిపోయి ఉన్నట్టు.

"మరండి,...కొంచెం ఇబ్బందిగా ఉందండి... లేకపోతే తొందర లేదనుకోండి...ఆ సొమ్ము... దయచేసి...సర్దుబాటు...చేయిస్తారేమోనని..." అంటూ నసిగాడు రామానుజం.

"ఓ, అదా? చూశారా? మర్చేపోయానూ.. రేపు ఒంటో తారీఖున జ్ఞాపకం చెయ్యండి, మీ డబ్బు ఇచ్చేస్తాను..."అన్నాడు ఆఫీసరు.

"చిత్తం...చిత్తం...అలాగేనండి, మరి సెలవు తీసుకుంటానండి!..." అని సర్కసులో పులితో కలిసి ఒకే పాత్రలో పాలుత్రాగుతున్న మేకని పరిలేస్తే ఒక్క గంతులో దూరంగా పోయినట్టు ఇల్లు చేరుకున్నాడు రామానుజం.

తరువాత ఒక వెంరోజులు పోయాక ఆఫీసరు గది వద్దకు వెడుతుండగా తన మాట నిలబెడ్డినట్టు ఆగి, పరకాలించి విన్నాడు-నాగరాజు, ఆఫీసరు మాట్లాడుకుంటున్నారు.

"మరి, పాపం, రామానుజానికి ప్రమోషు నిప్పిస్తానన్నారుగా?..." అని అడుగుతున్నాడు నాగరాజు.

"అలాగే అనుకున్నాను. కాని తర్వాత అర్థమైంది...అతను అటువంటి పై ఉద్యోగానికి తగడని,...వాడి మొఖం,...వెధవది—ఎనభై రూపాయ లక్కోసం, నన్ను ఎదరపడి అడిగేశాడే?—ఇంక మంచి, మర్యాదా తెలుసువంటారా?... ఏమీ భాపం లేదు. పై ఉద్యోగం అంటే మాటలా? ఎంత విశాల హృదయం ఉండాలి?—ఆ..." అన్నాడు ఆఫీసరు.

"అంతేనంటారా?..." అన్నాడు నాగరాజు సానుభూతితో.

"అంతే మరి, అందుకేగా మీ పొమ్మటో లక్ష్మీపతిని వేయించాను. ఇవాళ ఆర్డర్లు కూడా వచ్చేశాయి...నేను ఒక్క మాట చెప్తా వినండి దేనికేనా అర్హత, యోగ్యత ఉండాలి,..." అన్నాడు.

"మరేంలండి,..." అంటూ నీళ్ళు నమలుతున్నాడు నాగరాజు.

ఈ మాటలు విన్న రామానుజానికి తల తిరిగి పోయింది. తన కాళ్ల క్రింది భూమి కదిలిపోయినట్టులుంది. ఇంక అక్కడ క్షణం కూడా నిలబడ లేక పోయాడు. చేజేతులా తన భావిని పాడు చేసుకున్నందుకు తనని తనే నిందించుకున్నాడు. అప్పుపెట్టనది మనూలు కాకపోగా మన్నుందను కున్న ప్రమోషను కూడా వెనక్కి వెళ్ళిపోయిం దన్న బాధ ఎక్కువయింది. ఆ బాధలో ఇంటికి ఎలాగ జేరాడో అతనికే తెలియదు.

"ఏమండీ, ఏమయింది?..." అని అడిగింది శకుంతల.

"ఇంకేమవుతుంది, డబ్బు ఇవ్వకపోగా, అడిగి నందుకు ఆగ్రహం వచ్చి ఆ అట్టే పతిగాడికి ఇస్తాడు ప్రమోషను... కృతఘ్నుడు..." అన్నాడు పళ్ళు పటపటా కొరుకుతూ.

"నేను ముందే చెప్పానుగా,...నా మాట విన్నారూ?..."

"ఇంత దుర్మార్గుడని నా కేం తెలుసు?... ఏమో ననుకున్నాను..."

"అదే మీ కున్నది. బొత్తిగా సత్యకాలపు మనుష్యులు...పోన్లెద్దురూ?—మనకి అన్యాయం చేసి వాడు మాత్రం ఏం బాగుపడతాడు?..." అం దామె.

"అంతేలే..." అని శాంతంగా నిట్టూర్చాడు రామానుజం.

మీచర్మ సౌందర్యమును
సినిమా తారలవలె
ఉంచుకోండి!

యిరు సినీమా తార అయివుండినట్లయితె—మీ చర్మ సౌందర్యము, ప్రతీ రోజూ, తెరమీదగావి, బయటగావి, రోజల్లా నవనవలాడుచూ, పొగడుగాను మనోహరముగాను ఉండవలసియున్నట్లయితే, మీరు తారలయొక్క సులభ సూత్రమును అనుసరించియుందురు; మీ చర్మమును సొగసుగా మంచుటకు ప్రత్యేకంగా తయారు చేయబడినట్టి సబ్బును ఎల్లప్పుడూ వాడండి.

మీరు ముఖము కడుగుకొనునప్పుడున్ను లేదా స్నానము చేయునప్పుడల్లా, సొగసైన పవిత్రపరచి మీరున్నూ శుద్ధమైన, తెల్లని, లక్స్ టాయ్‌లెట్ సబ్బును వాడియుందురు.

"నా చర్మమును పరిశుభ్రముగాను, మృదువుగాను, వుంచుకొనుటకు నాకు లక్స్ టాయ్‌లెట్ సబ్బుయొక్క సమృద్ధయిన పరిమళమగు మరగయుండే నమ్మిక—నా సౌందర్యము కోసం, నేను దానినే ప్రతీరోజూ వాడుచున్నాను." అని ఆమె చెప్పుచున్నది. సొగసైన పవిత్రపరచి ఉండండి—మీ సౌందర్యము కోసం లక్స్ టాయ్‌లెట్ సబ్బును ఎన్నుకోండి.

శుద్ధమైన.